




ఎంఎల్‌ఎకు వినతి


మాట్లాడుతున్న నాయకులు


ప్రజాశక్తి-నెల్లూరు: భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ భ.ని.కా సంఘం నగర శాసన సభ్యులు డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ వినతి పత్రం అందజేసింది. సోమవారం నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో నగర శాసనసభ్యులు అనిల్ కుమార్ యాదవ్‌ను కలిసి భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. కరోనా టైంలో చాలా కుటుంబాలు రోడ్డు మీద పడిపోయాయని వారందరికీ కూడా ఇప్పుడు వరకు ఎటువంటి సహాయం అందలేదని, వెంటనే వీరందరికీ ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి గజ్జ నాగేశ్వరరావు భవన నిర్మాణ జిల్లా కార్యదర్శి అల్లాడి గోపాల్, నగర కార్యదర్శి కాయం శ్రీనివాసులు నగర అధ్యక్షులు ఆవుల పెంచలయ్య,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

'అనిల్' దూకుడుకు జగన్ బ్రేక్..!

◆ సింఎంతో అత్యవసర భేటీ
◆ పార్టీ పెద్దలు, ఇంటెలిజెన్స్ నివేదికలపై ఆరా

నెల్లూరు నగర ఎంఎల్‌ఎ అనిల్ కుమార్ యాదవ్ దూకుడుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి బ్రేకులు వేసినట్లు విశ్వసనీయ సమాచారం. కొద్ది రోజులు అనిల్‌కుమార్ ప్రతిపక్షం, స్వపక్ష నేతలపై విరుచుకు పడుతున్నారు. తన నెల్లూరు సిటీ టికెట్ విషయం లో జరుగుతోన్న ప్రచారంతో ఆయన సహనానికి గురైనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పార్టీలోని నేతలపైనా తీవ్రంగా స్పందిస్తున్నారు. జిల్లా పార్టీ కార్యాలయం కేంద్రంగా ఒక్కడే ఒంటరిగా పోరాటం చేస్తున్నట్లు మీడియా సమావేశాలు ఏర్పాటు చేయడం, ఆయన భాష, కొన్ని ఇబ్బందులుగా ఉండడంతో విషయం ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లినట్లు తెలిసింది. సోమవారం తాడేపల్లి నుంచి పిలుపు రావడంతో సిఎంతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అనేక విషయాలు అప్పుడు చర్చసాగినట్లు తెలుస్తోంది. విషయాలు మాత్రం బయటకు రావడం లేదు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి


సిఎంను కలిసిన నెల్లూరు నగర ఎంఎల్‌ఎ అనిల్‌కుమార్

నెల్లూరు ఎంఎల్‌ఎ అనిల్‌కుమార్ యాదవ్ వైసిపిలో ఒంటరిగా మారుతున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల ఆయన మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నారు. కొద్ది రోజులుగా బయటకు వెళ్లారు. ఈ నేపథ్యంలో నెల్లూరు నగర టికెట్ మరొకరికి ఇస్తారని ప్రచారం విస్తృతంగా జరుగుతోంది. నెల్లూరు సీటు తనదే అనిచెప్పడానికి ఆయన ప్రయత్నాలు చేస్తున్నారు. ఈనెల 23న నెల్లూరు నగరంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. నెల్లూరు నగరం నుంచి నేనే పోటీచేస్తా నని, తనను ఎవరూ ఆపలేరంటూనే వైసిపి నేతలపై విమర్శలు చేశారు. రాజకీయాలను రంగంలోకి దింపాలని చూస్తున్నారని మాట్లాడారు. వైసిపి సీనియర్ నేత భార్యపై వ్యాఖ్యలు చేయడంతో ముఖ్యనే తలంతా ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఆపార్టీ అధిష్టానం దృష్టికి అనిల్ ప్రవర్తనపై ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఇదే సమయంలో ఆపార్టీ పెద్దలు ఇంటెలిజెన్స్ రిపోర్టును తెప్పించు కున్నట్లు తెలుస్తోంది. నెల్లూరు నగరంలో ఏం జరుగుతుంది. అనిల్ ఎందుకు అలా మాట్లాడుతున్నారు అనే విషయాలపై అధిష్టానం ఆరా తీసినట్లు సమా చారం. ఇదే సమయంలో అనిల్‌కు వ్యతిరేకంగా ఉన్న రూప్‌కుమార్ యాదవ్, ముక్కాల ద్వారకానాథ్ పార్టీ పెద్దలను కలిసి దగ్గరయ్యారు. నెల్లూరు సిటీలోని నేతలు, పార్టీపెద్దలపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతోపాటు, ఇటీవల జిల్లా వైసిపి కార్యాలయంలో ఒక్కటే మీడియా సమావేశం ఏర్పాటు చేసి, టిడిపి నేత నారా లోకేష్‌పై విమ ర్శలు చేస్తున్నారు. ఆయనకు మద్దతుగా ఒక్క వైసిపి నేత కనిపించడం లేదు. టిడిపి నేతలు అనిల్ మాటలకు ధీటుగా సమాధానం చెబుతున్నారు. అనిల్ దూకుడుగా వ్యవహరిస్తుండడంతో ఆపార్టీ పెద్దలు సిఎం జగన్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం రావాలని తాడేపల్లి నుంచి పిలుపు రావడంతో హుటాహుటినా వెళ్లి సిఎంతో భేటీ అయ్యారు.

సింఎంతో అనిల్ భేటీ..!

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో ఎంఎల్‌ఎ అనిల్‌కుమార్‌యాదవ్ సోమవారం భేటీ అయ్యారు. అధిష్ఠానం పిలుపుమేరకు ఆయన కలిసినట్లు తెలుస్తోంది. నెల్లూరులో జరుగుతున్న పరిణామాలను వైసిపి పెద్దలు సిఎం దృష్టికి తీసుకెళ్లారు. అదే అంశాలపై సిఎం అనిల్‌తో మాట్లాడినట్లు సమాచారం. దూకుడు తగ్గించుకోవాలని, పార్టీ పెద్దలతో సఖ్యతగా ఉండాలని, పార్టీ విజయానికి కలసి పనిచేయాలని చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. పార్టీలో ఒంటరిగా మారుతున్న అనిల్‌ను పెద్దలతో కలిసి పనిచేయాలని తెలుస్తోంది. జిల్లాలో అనిల్ జగన్‌కు మంచి ఆప్తుడు అయినప్పటికీ పార్టీకి నష్టం జరుగుతున్నట్లు పరిస్థితులుండటం వైసిపి పెద్దలు చెబుతున్నారు. అదే విషయాన్ని సిఎం అనిల్‌కు గట్టిగా చెప్పినట్లు తెలుస్తోంది. అనిల్ గ్రూపు నేతలు మాత్రం సిఎం పిలిచి నెల్లూరు నుంచి నువ్వే పోటీచేస్తావని, డబ్బు లు నేను ఇస్తానని చెప్పు కుంటున్నారని తెలిసింది. వీరిద్దరి మధ్య ఏం జరిగినా అనిల్ దూకుడుకు సిఎం జగన్ బ్రేక్ వేశారని చెబుతున్నారు. రేపటి నుంచి అనిల్ ఎలా వ్యవహరిస్తారో చూడాలి.



వైసిపి ప్రజలను మోసం చేస్తుంది..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : వైసిపి ప్రభుత్వం ఉచితాల పేరుతో ప్రజలను మోసం చేస్తుందని, డిసిసి అధ్యక్షులు చేవూరు దేవ కుమార్‌రెడ్డి విమర్శించారు. సోమవారం ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల నుంచి రకరకాల పేర్లతో విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపుతున్న వైకాపా ప్రభుత్వ తీరుపై ప్రజలు భగ్గుమంటున్నారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తిరి కేవలము స్వార్థ కోసం ఉచిత హామీల రూపంలో అధిక మొత్తంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన వైకాపా ప్రభుత్వం తమ తప్పులు కప్పిపుచ్చుకునేందుకు అడ్డదారిలో రాష్ట్ర ఖజానాను నింపుకుంటుందన్నారు. ప్రస్తుతం విద్యుత్ ఛార్జీలు పెంపుతో ప్రజల వద్ద నుంచి వసూలు చేయడం హేయమైన చర్య అని దుయ్యబట్టారు. ఇప్పటికే విద్యుత్ ఛార్జీల మోతతో సతమతమవుతున్న ప్రజలు తాజాగా పెరిగిన విద్యుత్ ఛార్జీల భారంతో అస్తవ్యస్తమవుతోన్నారని వ్యవసాయ రంగంపై కూడా ప్రభావం చూపించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతా.వెంకట్రావు, దుద్దుకూరు.రమేష్ నాయుడు, కిసాన్ సెల్ అధ్యక్షుడు ఏటూరు.శ్రీనివాసులు రెడ్డి, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు కొండా.అనిల్ కుమార్ పాల్గొన్నారు.

'కుష్టు' నివారణకు కృషి

ప్రజాశక్తి -నెల్లూరు : కుష్టు వ్యాధి నివారణకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన కుష్టు వ్యాధి వలన కలిగే వైకల్యం నివారణ పోస్టర్ ను సోమ వారం తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ఆవిష్కరిం చారు.జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం ఈనెల 26 నుంచి వచ్చే 16 వరకు జరుగుతుందని ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు భాగస్వాములై కుష్టు జిల్లాలోనివారణకు కషి చేయాలన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతూ జిల్లాలో1875 టీమ్ లు ఏర్పాటు చేశా మని, ఒక టీంలో ఆశ వర్కర్, వాలంటీర్ ఉంటారని తెలిపారు.

పాఠ్య పుస్తకాలు ఉచితంగా ఇవ్వాలి

ప్రజాశక్తి-నెల్లూరు+ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ఉచితంగా అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఈ నిరసన ధర్నా కార్యక్రమం రాష్ట్రంలో గవర్నమెంట్ జూనియర్ కళాశాలలు ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నా ఇంతవరకు పాఠ్య పుస్తకాలు అందించలేదని, ప్రభుత్వం విద్యార్థుల పట్ల ఏ విధంగా వ్యవహరిస్తుంది దీనిబట్టే అర్థం అవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు అందరూ మార్కెట్లోకి వెళ్లి పాఠ్యపుస్తకాలను కొనుక్కోవాలని చెప్పడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, కాలేజీలోనే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కూడా అమలు చేయాలని, ప్రభుత్వ హాస్టల్లో మెస్, కాస్మోటిక్ చార్జీలు, పెంచి అందజేయాలని డిమాండ్ చేశారు. హాస్టల్ ప్రారంభమై ఎప్పటికీ 20 రోజులు గడుస్తుంది హాస్టల్ విద్యార్థులు రావలసిన బెడ్షీట్లు ట్రంకు పెట్లు కనీస వసతులు ఇంతవరకు అందకపోవడం వల్ల విద్యార్థులకు అనేక ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే హాస్టల్లో మెరుగైన వసతులు సౌకర్యాలను కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పి ,కిరణ్ నగర కార్యదర్శి వి, నరేంద్ర, రూరల్ అధ్యక్షులు కుమార్, సుమంత్, పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి నెల్లూరు: యువ న్యాయవాదులు లానేస్తం కార్యక్రమంలో ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ అన్నారు. లా కోర్సు పూర్తి చేసిన యువ న్యాయవా దులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు, ప్రాక్టీస్ సమయంలో ప్రోత్సాహకంగా వారికి ప్రభుత్వం ఏడాదికి రెండుసార్లు మూడేళ్ల పాటు ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ, అన్నివిధాల అండగా ఉంటుందని కలెక్టర్ ఎం హరినారాయణన్ పేర్కొన్నారు. సోమవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైయస్సార్ లా నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించగా, కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ వీసీ హాలు నుంచి కలెక్టర్, యువ న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా లా కోర్సు పూర్తి చేసిన యువ న్యాయవాదులకు ప్రాక్టీస్ సమయంలో ఆర్థిక ఇబ్బందులు లేకుండా ప్రతి నెల రూ. 5 వేలు చొప్పున 2019 నవంబరు నుంచి క్రమం తప్పకుండా ముఖ్యమంత్రి అందిస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యువ న్యాయవాదులు తమ ప్రాక్టీస్‌లో బాగా రాణించి పేదలపై మమకారంతో మెరుగైన న్యాయ సహాయం అందించాలని పిలుపునిచ్చారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 2677మంది యువ న్యాయవాదులకు రూ. 6.12 కోట్లు ముఖ్యమంత్రి జమ చేశారని చెప్పారు. లా కోర్సు పూర్తిచేసిన యువ న్యాయవాదికి ఒక సంవత్సరానికి రూ. 60వేల చొప్పున మూడేళ్ల పాటు రూ. 1.80 లక్షలు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తున్నట్లు చెప్పారు. అర్హులైన యువ న్యాయవాదులు ప్రతిఒక్కరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ ప్రసాద్ రావు, జిల్లా లీగల్ సెల్ ప్రెసిడెంట్ మురళీధర్ రెడ్డి, యువ న్యాయవాదులు పాల్గొన్నారు.

రెండో విడత పనులు పూర్తి

ప్రజాశక్తి- నెల్లూరు: జిల్లాలో మనబడి నాడు-నేడు రెండో విడత పెండింగ్ పనులను నాణ్యతతో ఈ వారం చివరి నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ ఎం హరినారాయణన్, అధికా రులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ నుంచి కలెక్టర్ ఎం. హరి నారాయణన్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపీడీఓలు, ఎంఈఓ లు, ఇంజినీరింగ్ అధికారులు, సచివాలయ వెల్ఫేర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో నాడు నేడు పనుల వారాంతపు ప్రగతిపై సమావేశం నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. ఈ కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ నాడు నేడు రెండో విడత ఎంపికైన పాఠశాలల్లో ప్రధానంగా చేపట్టిన మరుగుదొడ్లు, వంట గదులు, అదనపు తరగతి గదుల పెండింగ్ పనులు, మేజర్, మైనర్ రిపేర్లు, ఎలక్ట్రిఫికేషన్ పనులను నాణ్యతతో ఈవారం చివరికల్లా పూర్తిచేయాలని, లేకుంటే చర్యలు తప్పవని ఆయన అధికారులను హెచ్చరించారు.

బస్సు యాత్ర ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు: భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా, తెలుగుదేశం పార్టీ చేపట్టిన చైతన్య రథయాత్ర కందుకూరు నియోజకవర్గంలో సోమవారం ప్రారంభమైంది. తొలుత కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకున్న నేతలకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు స్వాగతం పలికారు. కీర్తిశేషులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన నేతలు అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్నారు.కొండపి శాసనసభ్యులు డబివి స్వామి , పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాలెపాటి సుబ్బానాయుడు , ఉదయగిరి మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి , కోవూరు నియోజవర్గ ఇన్చార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి , నెల్లూరు జెడ్పి మాజీ చైర్మన్ పెంచలబాబు యాదవ్ , నియోజకవర్గ పరిశీలకురాలు కె. కుసుమ కుమారి , ఇతర నాయకులు హాజరయ్యారు. తరువాత పార్టీ కార్యాలయం నుంచి మొదలైన బస్సు యాత్ర, పామూరు బస్టాండ్ కు చేరుకుంది. అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తరువాత ఉప్పుచెరువు వద్ద నిర్మించిన జి ప్లస్ త్రీ ఇళ్ళ వద్ద సెల్ఫీ చాలెంజ్ కార్యక్రమంలో నేతలు పాల్గొన్నారు. అనంతరం పట్టణములోని జ్యోతిరావు పూలే, టంగుటూరి ప్రకాశం పంతులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం బస్సు యాత్ర వలేటివారిపాలెం మండలం వైపు బయలుదేరింది. కార్యక్రమంలో పట్టణ, మండల పార్టీల అధ్యక్షులు, రాష్ట్ర, పార్లమెంటు, జిల్లా, నియోజకవర్గ కమిటీ నాయకులు పాల్గొన్నారు.


బస్సును ప్రారంభిస్తున్న దృశ్యం

క్షేత్రస్థాయిలో పనులు

ప్రజాశక్తి -నెల్లూరు: నవరత్నాలు- పేదలందరికీ ఇల్లు పథకం కింద జిల్లాలో మంజూరైన గహాల్లో వివిధ కారణాలతో ఇంకా మొదలుకాని గహ నిర్మాణాలను ఈవారంలో మొదలుపెట్టాలని, అనుకున్న లక్ష్యం మేరకు క్షేత్రస్థాయిలో పనులు జరగాలని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ పేర్కొన్నారు.సోమవారం కలెక్టరేట్ నుంచి ఎంపిడిఒలు, హౌసింగ్ డిఇలు, ఎఇలు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయుటకు సంబంధిత అధికారులందరూ అలసత్వం వీడి కషి చేయాలన్నారు. ప్రతి వారం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని అధిగమించడానికి సచివాలయాల వారీగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ల స్థాయిలో సమీక్ష నిర్వహించుకుని పనుల పురోగతి సాధించాలన్నారు. సమావేశంలో గహ నిర్మాణ ఇంచార్జి పిడి నాగరాజు, డిఆర్‌డిఎ పీడీ సాంబశివరెడ్డి, డ్వామ పీడీ వెంకట్రావు, జెడ్‌పిసిఇఒ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గానికి అభినందన

ప్రజాశక్తి-నెల్లూరు: నగర పాలక సంస్థ "మున్సిపల్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్" నూతన కార్యవర్గాన్ని కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.ఎస్ అభినందించారు. తేది.19.06.2023 సోమవారం జరిగిన అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన నూతన కార్యవర్గ సభ్యులు కమిషనర్‌ను ఆయన కార్యాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలుసుకుని ఇండోర్ ప్లాంట్‌ను అందజేశారు. కమిషనర్‌ను కలిసిన వారిలో మున్సిపల్ ఉద్యోగుల అధ్యక్షులు చక్రపాణి, నూతన అసోసియేషన్ అధ్యక్షులు పి.శీనయ్య, కార్యదర్శి ఇనాయతుల్లా, జాయింట్ సెక్రటరీ ప్రవీణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి, కన్వీనర్లు కష్ణ కిషోర్, సునీల్ కుమార్, ట్రెజరర్ వంశీనాథ్ రెడ్డి, మహిళా ఆర్గనైజర్ విజయ తదితర కార్యవర్గ సభ్యులు ఆఫీస్ సిబ్బంది ఉన్నారు.

30లోగా ఆస్తి పన్ను చెల్లించాలి

ప్రజాశక్తి- నెల్లూరు: నగరపాలక సంస్థ పరిధిలోని ఆస్తిపన్ను చెల్లింపుదారులకు తెలియచేయుట ఏమనగా 2023-2024 మొదటి అర్ధ సంవత్సరమునకు సంబంధించిన ఆస్తిపన్నును అపరాధ రుసుము లేకుండా చెల్లించుటకు ఈనెల 30తేదీ వరకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని కమిషనర్ వికాస్ మర్మత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్తి పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని నగర అభివద్ధికి తోడ్పాడాలని కోరారు.

విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలి

ప్రజాశక్తి -లింగసముద్రం : యుటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపులో భాగంగా మండలం యుటిఎఫ్ శాఖా ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్పించాల్సిందిగా తల్లిదండ్రులను కోరుతూ ఎన్రోల్‌మెంట్ క్యాంపైన్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో విద్యార్థులకు అన్ని విధాలుగా సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రపంచీకరణ ప్రభావం అన్ని రంగాలతో పాటు విద్యారంగంపై పడి నాణ్యమైన విద్య సరుకుగా మారి కార్పోరేట్లకు లాభాలు ఆర్జించే సాధనమైందని పేర్కొన్నారు.నూతన జాతీయ విద్యా విధానంలో భాగమంటూ రాష్ట్ర ప్రభుత్వం 117 ప్రభుత్వం ఉత్తర్యులు ద్వారా విలీనం పేరుతో ప్రాథమిక విద్యారంగాన్ని ధ్వంసం చేసిందని పేర్కొన్నారు.ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాడానికి యుటిఎఫ్ కార్యకర్తలు తల్లిదండ్రులతో కలిసి పోరాటం చేయాలని రాష్ట్ర సంఘం పిలుపునిచ్చిందన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు డి.మాధవరావు,జిల్లా కౌన్సిలర్ఎం.ఎం.సూధకరరావు,సీనియర్ నాయకులు ఎం.కొండయ్య,టివివి.కృష్ణకుమార్, కె.ప్రభాకర్, ఐఎల్, నారయణ, జి.అజితాదేవి, వై.సంపూర్ణమ్మ, ఎం.శ్రీనివాసులు, ఎం. సుధాకర్, పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న దృశ్యం

మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి-కందుకూరు: హర్ దిల్ మే వైఎస్ఆర్ హమ్ సబ్ జగన్‌కే సాత్ కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలో బిలాల్ మసీదులో లిహర్ దిల్ మే వైఎస్సార్ హం సబ్ జగన్ కె సాత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వక్ఫ్ బోర్డ్ సభ్యులు సంధాని బాషా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శాసనసభ్యులు శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ [illegible] నిర్వహిస్తున్నామన్నారు, ఇమామ్ మౌజన్ల గౌరవ వేతనం , మసీదుల్లో మౌలిక వసతుల కల్పనపై నివేదికను ఇచ్చామన్నారు. ఇప్పటికే మసీదుల్లో ఇమామ్ మౌజన్ల గౌరవ వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇంకా మరికొన్ని మసీదుల్లో ఇమామ్లకు మౌజనులకు గౌరవ వేతనము ఇవ్వాలని ముస్లిం సోదరులు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు రఫీ ,యువ నాయకులు రహీం,బాబు, రియాజ్ మసీదు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

పోలీసు స్టేషన్‌లో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు: నగరంలోని దిశ వన్ స్టాప్ సెంటర్ (సఖి), దిశ పోలీసు స్టేషన్‌ను ఏపీ మహిళా కమిషన్ సభ్యురాలు గజ్జల వెంకటలక్ష్మి తనిఖీ చేశారు. సఖి వారి సేవలను, సఖీలో నమోదయ్యే కేసులను విచారిస్తూ దిశ చట్టం పై అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా ఇక్కడ ఉన్నటువంటి సమస్యలను బాధితులు అర్థం చేసుకోవడం లో ఇతరుల జోక్యంతో వచ్చే సమస్యలను వారికీ సలహాలు సూచనలు చేశారు. గహ హింస కు సంబందించిన నలుగురు మహిళలతో మాట్లాడి వారికి కౌన్సెలింగ్ చేసారు. . తదుపరి దిశ పోలీసు స్టేషన్ డిఎస్‌పితో మాట్లాడి జిల్లాలోని మహిళా బాదితులకు అండగా నిలబడాలని ఆదేశించారు . తదుపరి ఎస్.పి తిరుమలేష్ రెడ్డిని కలిసి ఈ మధ్య కాలంలో జరిగిన కేసుల విషయాలను చర్చించారు. తదుపరి కలెక్టర్ హరి నారాయణ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో సఖి అడ్మిన్ శ్రీమతి. షేక్ షహనాజ్, దిశ డి.ఎస్.పి, ఎన్జీవో కవిత రెడ్డి, దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ పౌండేషన్ సెక్రటరీ రోజా రాణి సఖి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులపై శ్రద్ధచూపాలి

ప్రజాశక్తి-కందుకూరు : స్థానిక కందుకూరు జిల్లా పరిషత్ బాలురున్నత పాఠశాలలో హెచ్ఎం ఆధ్వర్యంలో తల్లిదం డ్రులు సమావేశం జరిగింది. హెచ్ఎం ఎం.నరసింహమూర్తి మాట్లాడుతూ విద్యాశాఖ ప్రవేశపెట్టిన పథకాలను వివరి ంచారు. అవగాహన కల్పించారు. తల్లిదం డ్రులు విద్యార్థు లపై శ్రద్ధ చూపాలని తెలియజే శారు. పాఠశాల చైర్మన్ కె. ప్రసన్న మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృ షిని అభినందిచారు. వైస్ చైర్మన్ బ్రహ్మానందం రెడ్డి మాట్లాడుతూ అందరూ మీ బిడ్డల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గత పదో తరగతిలో మొదటి స్థానం, రెండవ స్థానం, మూడో స్థానం సాధించినటువంటి విద్యార్థు లకు మొదటి స్థానం గా 3000 రూపాయలు, రెండవ స్థానం గా 2000 రూపాయలు,మూడో స్థానం గా 1000 రూపాయలు అందచేశారు. ముగ్గురు విద్యార్థులు ఉద్దేశించి వచ్చిన మీటింగ్ వచ్చినటువంటి తల్లిదండ్రులు అభినందిం చారు. కార్యక్రమంలో పాఠశాల బోధన బోధ నేతల సిబ్బంది పాల్గొన్నారు.


బహుమతులు అందజేస్తున్న దృశ్యం

హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-లింగసముద్రం : మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో సిద్ధిపొందిన అవధూత దత్తాత్రేయస్వామి దేవాలయం హుండి లెక్కింపు కార్యక్రమం సోమ వారం జరిగింది. స్కందపురి జనార్ధన స్వామి దేవాలయం ఆలయ ఈఓ బైరాగి చౌదరి పర్యవేక్షణలో జరిగింది.హుండీ లెక్కింపులో 22,11, 222 ఆదాయం వచ్చినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.గత హుండీ ఆదాయం కంటే 7,02,794 రూపాయలు ఆదాయం వచ్చినట్లు చెప్పారు.27 గ్రాముల 800మిల్లీగ్రా ములు బంగారం,622 గ్రాములు వెండి వచ్చినట్లు తెలిపారు. హుండి లెక్కింపులో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ప్రజాశక్తి-పొదలకూరు: నెల్లూరు నుంచి పొదలకూరుకు బైక్‌లో వస్తున్న శ్రీధర్ (పొదలకూరు మండలం, ముదిగేడు గ్రామం) ను పొదలకూరు నుంచి నెల్లూరు కు వెళుతున్న ఆటో తోడేరు క్రాస్ రోడ్డు వద్ద ఢీకొంది. ఈ ప్రమాదంలో శ్రీధర్ తీవ్రంగా గాయ పడ్డాడు. బాధితుడిని అక్కడ వదిలేసి ఆటో డ్రైవర్ పరారయ్యాడు. ఆ రోడ్డు ప్రమా దంలో ఆటో డ్రైవర్‌కు సంబంధించిన లైసెన్స్ అక్కడ పడి ఉంది. ఈ ప్రమాదానికి కారణమైన ఆటో ఎవరిది అనేది దర్యాప్తులో తేలాల్సి ఉంది.

మాదకద్రవ్యాల నివారణపై అవగాహన


ప్రజాశక్తి-కందుకూరు: మాదక ద్రవ్యాలు అతిపెద్ద సమస్యగా పరిణమించిన నేపథ్యంలో రాష్ట్ర సర్కారు ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో కందుకూరు పోలీసులు డ్రగ్స్ నియంత్రణ పైన పలుచోట్ల అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారు. జూన్ 26న డ్రగ్స్ దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్స సందర్భంగా కందుకూరు పట్టణ ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజి విద్యార్థిని విద్యార్థులతో సమావేశమయ్యారు. పోలీసుశాఖ అధికారులు డిఎస్‌పి ఎ.రామచంద్ర ఎస్సై బిబిబిఈ సదస్సులో డీఎస్పీ రామచంద్ర మాట్లాడుతూ సమాజంలో మాదక ద్రవ్యాల అక్రమరవాణాల ద్వారా జరుగుతున్నవిద్వాంసాలను , విపత్తులను విద్యార్థులతో క్లుప్తంగా వివరించారు.కార్యక్రమంలో కందుకూరు ఎస్ఐబిబి, ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ సిహెచ్ డాక్టర్ రవి కుమార్, కాలేజీ యాజమాన్యం బి.బి.సి, శైలేష్ హాజరయ్యారు.


ప్రకాశం కాలేజిలోఅవగాహన కల్పిస్తున్న ఆదికారులు

ప్రజాశక్తి-కందుకూరు: అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినం సందర్భంగా కందుకూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్య నివారణ లో భాగంగా ఉలవపాడులోని జి.వి.ఎస్.ఎం.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహనా కార్యక్రమం సోమవారం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు అధ్యాపక బందం పాల్గొంది.ఈ సందర్భంగా కందుకూరు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ డి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అందరు గంజాయి తదితర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సేవించడం, రవాణా చేయడం, చట్ట రీత్యా నేరమన్నారు.ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండి మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును కాపాడుకోవాలన్నారు.కార్యక్రమంలో ఎస్.ఐ.డి.మౌలాలి, కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్, జిలానీ బాషా, అధ్యాపకులు కె.నాగేశ్వరావు రావు, కె. శంకరరావు, ఆర్. లావణ్య లత, సుభాషిణి, మల్లికార్జునరావు, మాధవ రెడ్డి, గౌస్, సుబ్బాచారి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు

సరదాగా ప్రారంభమైన మత్తు పదార్థాల వాడకం నూరేళ్ల జీవితాన్ని నాశనం చేస్తాయని యస్.పి. డా.కె. తిరుమలేశ్వర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాలు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గౌరవ డిజిపి ఆదేశాల మేరకు ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు పోలీస్ అధికారులు, సిబ్బంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత, విద్యార్థులు చెడు స్నేహాలతో సరదాగా ప్రారంభించిన మాదక ద్రవ్యాల వినియోగం వారి భవిష్యత్ ను నాశనం చేస్తుందన్నారు. మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కావద్దని, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు.అక్రమంగా మాదకద్రవ్యాలు అక్రమ రవాణా, విక్రయిస్తే క్రిమినల్ కేసులు, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారు జీవనశైలి మారిపోయి నిర్వర్తించవలసిన బాధ్యతలను మర్చిపోతార న్నారు.కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్), టౌన్, రూరల్, ట్రాఫిక్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



నెల్లూరులో

పొదలకూరు

మత్తు పదార్థాలు, డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని సిఐ సంగమేశ్వర రావు, ఎస్.ఐ కరిముల్లాలు పేర్కొన్నారు. పట్టణంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ వాడకం దుష్పరిణామలపై సోమవారం 'ఇంటర్నేషనల్ డే అగైనెస్ట్ డ్రగ్ సందర్భంగా అవాహన కల్పించి, అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ మహమ్మారి నేడు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న అత్యంత భయంకర వ్యసనమన్నారు. దీనిని తరిమికొట్టాల్సిన బాధ్యత యువత, విద్యార్థులపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అన్నం సుబ్బారావు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.


పొదలకూరులో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

నాసిరకంగా ఇళ్ల నిర్మాణాలు

ప్రజాశక్తి-సంగం : మండలంలోని వంగల్లు గ్రామంలో జగనన్న ఇళ్ల నిర్మాణాలు నాసిరకంగా ఉన్నట్లు ఆ గ్రామ సర్పంచ్ రమయ్య పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణం జరుగుతున్న లబ్ధిదారులెవరినీ పిలవకుండా కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా నిర్మాణం చేపడుతున్నట్లు గ్రామస్తులు ఆందోళన చెందారు. నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులను ఎవరిని పిలవకుండా నిర్మాణం చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ బేస్మెంట్ వెరిఫికేషన్ కూడా లేదని వాపోయారు. కాంట్రాక్టర్ల ద్వారా నిర్మాణం చేపడుతున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

తల్లిదండ్రులు భాగస్వాములవ్వాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల భాగస్వామ్యంతో సాధ్యమవుతుందని సర్పంచ్ దిలీప్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని కనియంపాడు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సోమవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠశాల నుండి ఇంటికి వచ్చిన తర్వాత పాఠశాలలో బోధించిన విద్యపై కూర్చోబెట్టి చదివించి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అలాగే తరచూ పాఠశాలకు తల్లిదండ్రులు వస్తూ విద్యార్థి ప్రగతిపై ఉపాధ్యాయులతో మాట్లాడి ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు ఖాజా మొహిద్దీన్, ఉపాధ్యాయులు సుధాకర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్లేట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి : ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి విద్యార్థులకు చక్కటి భవితనిస్తున్న తరుణంలో మాలే వినయ్ రెడ్డి విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తూ దాతృత్వాన్ని చాటారు. సోమవారం స్థానిక బీసీ కాలనీ ప్రాథమిక ఉన్నత పాఠశాలకు కొట్టాలపల్లి మాజీ సొసైటీ చైర్మన్ మాలే వినయ్‌రెడ్డి విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఉపాధ్యాయులు అభ్యర్థన మేరకు ఎంఇఓ-2 తోట శ్రీనివాసులు చేతులమీదుగా పాఠశాలలోని విద్యార్థులకు 100 ప్లేట్లు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు నాగయ్య, ఉపాధ్యాయులు షేక్ ఎస్థాని, హకీం గౌస్ బాషా, మహబూబ్, సారధి పాల్గొన్నారు.

భోజన పాత్రలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమానికి వచ్చిన అర్జీదారులకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో మజ్జిగ, భోజన పొట్లాలు, మంచినీటి సీసాలు పంపిణీ చేశారు. రెడ్‌క్రాస్ నిత్య యోగాసాధన కేంద్రం కన్వీనర్ కె.హరినాథరెడ్డి ఆర్థిక సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విక్రమ సింహపురి యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ పి.వెంకటరావు, రొటేరియన్ నల్లూరి రవికుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, సామాజిక కార్యకర్త ఖాజారహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

మాధురి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-కావలి : కామాక్షి రమాదేవి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ కె.ఆనంద్ కుమార్ - డాక్టర్ టి.మాధవి ల ఆయ సంయుక్త సేవా సంస్థ ద్వారా సంరక్షిస్తున్న చిన్నారి మాధురి పుట్టినరోజును సోమవారం కావలి పట్టణం వెంగళరావునగర్‌లో ఉన్న సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సంయుక్త సేవా సంస్థ గౌరవ సభ్యులు విశ్రాంత లెక్చరర్ ఎమ్‌విఎన్ ప్రసాద్ రావు, మాధురి అమ్మ భారతి, కేక్ కట్‌చేసి పిల్లలకు స్వీట్స్ పంపిణీ చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-దగదర్తి : ఆగివున్న లారీని వెనుక నుంచి బైక్ ఢీకొనడంతో సత్యనారాజు (48) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన ఉలవపాళ్ల సమీపంలోని జాతీయ రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. దగదర్తి ఎస్ఐ సుమన్ వివరాల మేరకు.. బోగోలు మండలం బోగోలుకు చెందిన నాగరాజు బైక్‌పై నెల్లూరు నుంచి బిట్రగుంటకు వెళుతుండగా ఉలవపాళ్ల దగ్గర ఉన్న అండర్ బ్రిడ్జిపై ఆగి ఉన్న లారీని వెనుక వైపు వేగంతో ఢీ కొనడంతో ఈ సంఘటన చోటుచేసుకుందని ఆయన తెలిపారు. ఆసుపత్రిలో పోస్టుమార్టం నిమిత్తం కావలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించామన్నారు. కేసు దర్యాప్తు చేపడుతున్నామన్నారు.

ఎంఎల్ఎ నల్లపరెడ్డికి అభినందన

ప్రజాశక్తి-విడవలూరు : మండల కార్యాలయంలో 16,773 గడపలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని పుష్పగుచ్ఛాలతో మంగళ హారతులతో అడుగడుగునా సత్కరిస్తూ వేదిక పైకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా నియోజకవర్గ శాసనసభ్యులు ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గ్రామ సచివాలయ పరిధిలో వ్యవస్థ ద్వారా విడవలూరు మండలాన్ని దిగ్విజయంగా పూర్తి చేసామని తెలిపారు. కార్యక్రమంలో కాటంరెడ్డి నవీన్ రెడ్డి, పుండ్ల అచ్యుత్ రెడ్డి, కొండూరు వెంకటసుబ్బారెడ్డి, కొండూరు లక్ష్మీనారాయణ రెడ్డి, 5 మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోనేరు పనులు పరిశీలన

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కొండ బిట్రగుంట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న కోనేరు పనులను సోమవారం ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పరిశీలించి, పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేగవంతంగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని పనులలో నాణ్యత లోపం జరిగితే కఠిన చర్యలు తప్పవని అధికారులను సూచించారు. కార్యక్రమంలో మద్దిబోయిన వీర రఘు, స్థానిక నాయకులు, సర్పంచి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ ప్రసన్నపై విమర్శలు

ప్రజాశక్తి-కోవూరు : జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్రను చూసి కోవూరు ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి మతిభ్రమించిందని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ అన్నారు. కోవూరులోని గాంధీ బొమ్మ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన జనసేన పార్టీకి గుర్తులేదని మాట్లాడడం నిజంగా హాస్యాస్పదమన్నారు. కోవూరులో ఉంటే కోవూరులో ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ పనుల పరిశీలన

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ 15వ వార్డు సుబ్బారెడ్డి నగర్‌లో డ్రెయినేజీ కాలువను మున్సిపల్ వైస్ చైర్మన్ మోర్ల సుప్రజా మురళి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ 15వ ఫైనాన్స్ నిధులతో సుమారు రూ.8 లక్షలతో ఈ డ్రెయినేజీ నిర్మాణ పనులు చేపడతామని తెలియజేశారు. స్థానికులంతా ఈ నిర్మాణానికి సహకరించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, 15వ వార్డు కౌన్సిలర్ కంటా ఆనందమ్మ, సర్వేయర్ భార్గవ్, నాయకులు కంటా ప్రసాద్, నాయకులు ప్రవళిక, స్థానికులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు

- సొంత నిధులతో రోడ్డు కోసం స్థలం కొన్న కౌన్సిలర్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి చొరవతో మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు తూర్పు వీధిలో రోడ్డు నిర్మించేందుకు కౌన్సిలర్ సయ్యద్ నౌషాద్ బేగం ప్రతిపాదించారు. అయితే ఆ రోడ్డుకు సంబంధించి కొంత స్థలం తమదని ఓ వ్యక్తి తరలివచ్చి తమ ఆధీనంలో ఉండి స్థలాన్ని ఇవ్వలేమని ఆ కుటుంబం వారు అడ్డుకున్నారు. అయితే కౌన్సిలర్ నౌషాద్ బేగం, సయ్యద్ జమీర్‌లు ఆ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి వద్ద ఉన్న ఆ స్థలాన్ని రోడ్డు కోసం ఆ స్థలాన్ని ఇవ్వాలని అందుకుగాను రూ.20వేల నగదు చెల్లించేలా ఒప్పించారు. ఈ మేరకు స్థానికుల కౌన్సిలర్లకు ఎంఎల్ఎకు కృతజ్ఞతలు తెలియజేశారు.

పురస్కారాలు అందజేత

ప్రజాశక్తి విడవలూరు : మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో సోమవారం రామతీర్థం జెడ్‌పి పాఠశాలలో ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆణిముత్యాలు అనే కార్యక్రమం ఆవుల వాసు ఆధ్వర్యంలో నిర్వహించారు. పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన వారికి నగదు ప్రోత్సాహకాలను అందించి మెడల్ వేసి ప్రోత్సహించారు. కార్యక్రమంలో హైస్కూల్ చైర్మన్ పురిణి హరిబాబు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సచివాలయం కన్వీనర్ కటారి సుబ్రమణ్యం, దాసరి కరుణాకర్, పురిణి వెంకట రమణయ్య, నిమ్మల భాస్కర్, ఉపల వెంకటరమణయ్య, సున్నపు రామలింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

'న్యాయ విజ్ఞాన సదస్సు'

ప్రజాశక్తి-కావలి : రుద్రకోటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం మాదకద్రవ్యాల నిర్మూలన -న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా కావలి మండల లోక్ అదాలత్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో కావలి అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ షఫుల్లా ముఖ్య అతిథిగా హాజరై, అక్కడ ఉన్న స్టూడెంట్స్‌కు పలు చట్టాలను వివరించారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్, న్యాయవాది ఐ.సాయి ప్రసాద్, లోక్‌అదాలత్ మెంబర్ ఎం.మాలకొండారెడ్డి, ఎ.జి.వి.ఎం.వి. సుబ్బానాయుడు, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మాదకద్రవ్యాల వినియోగంతో జీవితంలో నాశనం అవుతాయని ఆత్మకూరు సెబ్ సిఐ నయనతార పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని ప్రియదర్శిని కళాశాలలోని విద్యార్థులకు మాదకద్రవ్యాలతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ నయనతార మాట్లాడుతూ సమాజంలో ఉన్న రుగ్మత మాదక ద్రవ్య వినియోగం తీవ్రమైందని కుటుంబాలు సమాజానికి తీవ్రమైన హాని చేస్తున్నాయన్నారు. వాటిపై విద్యార్థి దశ నుండి పూర్తిస్థాయిలో అవగాహన కలిగి దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు రెడ్డి, సెబ్ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



కావలిలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-కావలి : అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం- మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం 'సార్డ్స్' స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో కావలి బ్రిడ్జి సెంటర్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సార్డ్స్ ప్రాజెక్ట్ మేనేజర్ జె.బెనోమి మాట్లాడుతూ ఈ రోజుల్లో ఆడ, మగ తేడా లేకుండా అందరూ మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని, ఒకసారి మత్తు పదార్థాలకు అలవాటు పడితే మత్తు ముంచేస్తుందని, కాబట్టి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఐసిటిసి కౌన్సిలర్ కె.రవీంద్ర బాబు మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను తెలియజేశారు. పోలీస్ సిబ్బంది, సార్డ్స్ సిబ్బంది ఐనజె.బెనోమి, మానస, హేమలత, ప్రశాంతి, నీరజ, పద్మజ, శివ, రత్నా, శ్రీలక్ష్మి, మల్లీశ్వరి, హేమలత, గవర్నమెంట్ హాస్పిటల్ కౌన్సిలర్స్ రజని, శిల్ప పాల్గొన్నారు.

డిబిఎస్‌లో డ్రగ్స్ డే అవగాహన సదస్సు

డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో "డ్రగ్స్ డే" సందర్భంగా కావలి రూరల్ సిఐ రాజేష్, ఎస్ఐ వెంకటరావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ రాజేష్ మాట్లాడుతూ డ్రగ్స్ ఉపయోగించడం నేర పూరితమైన చర్య అని ఉద్బోధించారు. కావున విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని డ్రగ్స్ వాడకం నిర్మూలించే దిశగా కృషి చేయాలనీ సూచించారు. సిఐ రాజేష్ కళాశాల విద్యార్థులతో డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి. సుధీర్‌నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు, కళాశాల పరిపాలన అధికారి జి.రమేష్ బాబు, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : మాదక ద్రవ్యాల వాడకంతో భవిష్యత్ నాశనం అవుతుందని ఇన్‌ఛార్జి హెడ్‌మాస్టర్ చిలకా మధుసూదన రావు పేర్కొన్నారు. సోమవారం మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పాతూరు మున్సిపల్ హైస్కూల్ ఎన్‌సిసి యూనిట్ ఆఫీసర్ షేక్. మస్తాన్ వలీ ఆధ్వర్యంలో "మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహనా" కార్యక్రమం నిర్వహించారు. వైసిపి నాయకులు ఖమర్, బాబు, ఉపాధ్యాయులు, ఎన్.సి.సి.కేడెట్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగంలోని స్థానిక జెడ్‌పి హైస్కూల్లో ఎన్‌సిసి అధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బుజ్జయ్య, ఎన్‌సిసి ఉపాధ్యాయులు లక్ష్మీ నారాయణ విద్యార్థులతో కలిసి జెడ్‌పి హైస్కూల్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ బుజ్జయ్య మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు గురవడం వల్ల అసాంఘికంగా లోనవడం జరుగుతుందన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : యువత డ్రగ్స్ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సిఐ వి.గిరిబాబు పేర్కొన్నారు. సోమవారం స్థానిక మేకపాటి రాజమోహన్ రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆకుల నరసింహులు, ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి నాయకుల సంబరాలు

ప్రజాశక్తి-మర్రిపాడు

ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఎంఎల్ఎగా ఎన్నికై ఏడాది పూర్తయిన సందర్భంగా బ్రాహ్మణపల్లిలోని తమ నివాసంలో నెల్లూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలసి సోమవారం భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ మాజీమంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి హఠాన్మరణం అనంతరం తాను ఆత్మకూరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించేందుకు వచ్చిన సమయంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ఇచ్చిన ప్రోత్సాహం, మద్దతు మరువలేనిదని, అందరి సహకారంతో గత సంవత్సరం జరిగిన ఉపఎన్నికలో 82,888 ఓట్ల భారీ మెజారిటితో విజయం సాధించారన్నారు. గడిచిన ఏడాది కాలంలో అందరి సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా 50 వేలకు పైగా ఇళ్లను



సందర్శించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి అవసరమైన అభివృద్ధి పనులను తెలుసుకుని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు. అదేవిధంగా ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం ఏర్పాటు చేసి ఎంజిఆర్ ఫౌండేషన్ ద్వారా సోదరుడు ఆశయ సాధనలోభాగంగా బస్టాండ్ నిర్మాణం ప్రారంభించి పూర్తి చేశామని, ఎడిఎఫ్ ద్వారా పలు అభివృద్ధి పనులను నిర్వహిస్తామన్నారు. ప్రజల ప్రేమాభిమానులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మద్దతు, పార్టీ పెద్దల ప్రోత్సాహంతో రానున్న రోజుల్లో నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలియజేశారు. వైసిపి మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, మండల జెసిఎస్ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్ రెడ్డి,పలువురు సర్పంచ్‌లు ఎంఎల్ఎకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

ముస్లిముల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

ప్రజాశక్తి-ఉదయగిరి : రాష్ట్రంలో ముస్లిం మైనార్టీ వర్గాల అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాల్చి ఎస్దాని, ఉపసర్పంచ్ మృతుజా హుస్సేన్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని దాసరపల్లి గ్రామంలో జుమ్మ మసీదులో హర్ దిల్ మే వైఎస్ఆర్ హమ్ సబ్ జగన్ కే సాత్ అనే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం రూ.50 వేల షాదీ తోఫాను వైఎస్ఆర్ షాదీ తోఫాగా నామకరణం చేసి లక్ష రూపాయలు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. పవిత్ర హజాతరకు వెళ్లే హాజీలకు రూ.80వేలు సబ్సిడీ ఇచ్చారని ఏ ప్రభుత్వంలో ముస్లిములకు ఇంత సహకరించిన దాఖలాలు లేవని తెలిపారు. దాసరిపల్లి సర్పంచ్ సయ్యద్ గౌస్ మొహిద్దీన్, మసీదు పెద్దలు సయ్యద్ మహబూబ్ బాషా, మొగల్ జిలానిభాషా, మొగల్ జాకీర్, షేక్ అబ్దుల్ హమీద్, దాదాభాయ్ సయ్యద్‌బాబు, దావూద్ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అర్జీదార్ల సంతప్తే ముఖ్యమని, అర్జీదారులు ఇచ్చిన అర్జీలను చదివి, అర్థం చేసుకుని ,అవసరమైతే క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి అర్జీదారు సంతృప్తి చెందే విధంగా పరిష్కారం చూపాలనీ కలెక్టర్ ఎం.హరినారాయణన్ అన్నారు. స్థానిక కలెక్టరేట్లోనీ తిక్కన ప్రాంగణంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కలెక్టర్ ఎం.హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ కూర్మనాద్, డిఆర్ఒ వెంకటనారాయణమ్మ, డిపిఒ సుస్మిత సోమవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఒ చిరంజీవి, పీడీ డిఆర్‌డిఎ సాంబశివారెడ్డి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, డి సి హెచ్ ఎస్ రమేష్ నాథ్, జిల్లా విద్యాశాఖ అధికారి గంగా భవాని, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రీసర్వే పనులు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు : వై.ఎస్.ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకంలో భాగంగా నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో జరుగుతున్న రీ సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం, పట్టణ ప్రణాళికా విభాగం అధికారులతో సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టౌన్ ప్లానింగ్ డి.సి.పి దేవీ కుమారి, రెవెన్యూ అధికారులు, సర్వేయర్ పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి-సీతారామపురం : మండల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయం చేసుకుంటూ మండలాన్ని అభివృద్ధి పథంలో నడపాలని ఎంపిడిఒ చింతంరెడ్డి పద్మావతి సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన పేదలకు జగనన్న ఇల్లు అందేలా చూడాలని ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చొరవ చూపాలన్నారు. రెవెన్యూ శాఖ నుండి సరైన అధికారులు హాజరు కాకపోవడంతో సీతారామపురం బిట్-1 ఎంపిటిసి పిసి అల్లూరు రాజు రెవెన్యూ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి నేలటూరి సారమ్మ, ఎంపిటిసి పిసి అల్లూరు రాజు, వెంకటసుబ్బమ్మ, వెంకటమ్మ, లక్ష్మీకాంతమ్మ, ఎంపిడిఒ రంగ సుబ్బరాయుడు, ఎంఇఒ మస్తాన్ వలీ, మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి, ఏఈలు తిరుమలయ్య, జగన్నాథం, పలువురు సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమాధులను కాపాడాలని వినతి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎంతో కాలంగా పవిత్రంగా చూసుకుంటున్న పూర్వీకుల సమాధులను కాపాడాలని బర్డిట్ మెమోరియల్ సెంటనరీ బప్టిస్ట్ చర్చి సంఘ సభ్యులు స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం జరుగుతున్న స్పందన కార్యక్రమంలో చర్చి సంఘ సభ్యులు తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సంధానికి వినతి పత్రం అందజేసి పూర్వీకుల క్రైస్తవ సమాధులను కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పూర్వీకులు వారి పూర్వీకుల నుండి ఉదయగిరి స్టేట్ పేటలో కలిగిన క్రైస్తవ సమాధుల తోట ఉందని ఆ స్థలంలో తమ పిత్రులు, బంధువులు అందరి సమాధులు 200 ఉన్నాయన్నారు. తమ పూర్వీకుల జ్ఞాపకాలను తొలగించే చర్యలు ఆపి మాకు న్యాయం చేయాలని కోరారు.

'విట్స్'లో శిక్షణ

ప్రజాశక్తి-కావలి : పిబిఆర్ విట్స్ కళాశాల ప్రాంగణంలో "ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్‌లో ప్రస్తుత పోకడలు-పరికరాల మోడలింగ్, సంకేతాల పరిస్థితి" అనే అంశం పై 26వ తేదీ నుంచి 30 వరకు జరగనున్న సిబ్బంది శిక్షణ సదస్సు సోమవారం విట్స్ కళాశాలలో ఘనంగా ప్రారంభమైంది. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 30 మంది ఆచార్యులు ఈ కార్యక్రమలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పిబిఆర్ విట్స్, జెఎన్‌టియు అనంతపూరు ఫాకల్టీ డెవలప్‌మెంట్సెల్ సంయుక్తంగా నిర్వహిస్తుంది. ముఖ్య వక్తలుగా ఐఐటి తిరుపతి కి చెందిన డాక్టర్ విక్రమ్ కుమార్ పూడి, ఎస్‌వి యూనివర్సిటీకి చెందిన డాక్టర్ ఎస్.నారాయణ రెడ్డి, తిరుపతికి చెందిన ఎన్ఎఆర్ ఎల్ సైంటిస్ట్ డాక్టర్ ఎమ్ దుర్గారావు, బార్క్ సైంటిస్ట్ జగనాథ్ రాజు, హైదరాబాద్ డిఆర్‌డిఒ సైంటిస్ట్ డాక్టర్ మహేష్, విశాఖపట్నంకు చెందిన ఎన్ఎస్‌టిఎల్ సైంటిస్ట్ రాంబాబు, యన్ఐటి వరంగల్‌కు చెందిన డాక్టర్ టి.కిషోర్ కుమార్ వంటి ప్రముఖ విద్యాధికులు, సైంటిస్ట్‌లు శిక్షణ ఇస్తారని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగాధిపతి డాక్టర్ ఆర్.స్రవంతి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎమ్ హెచ్ రాజ్యీ తెలిపారు. కార్యక్రమంలో విక్రమ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దత్తాత్రయ శర్మ, వైస్ ప్రిన్సిపాల్స్ ఎన్ శ్రీనాధ్ రెడ్డి, వి.వి. సునీల్ పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక చెల్లదు

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక హరినాథపురం రెండవ వీధి ప్రాంతంలోని సీతారామాలయ నూతన కమిటీ ఎన్నిక చెల్లదని ప్రస్తుత కమిటీ సంయుక్త కార్యదర్శి ముని గోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం కమిటీ సభ్యులతో జరిగిన సమావేశంలో ఆయన ఈ ప్రకటన చేశారు. రామాలయ కమిటీ సొసైటీ యాక్ట్ ప్రకారం రిజిస్టరై ఉందన్నారు. సమావేశంలో కమిటీ సభ్యులు డాక్టర్ పివి శేషురెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పునరావృతమైతే చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నిబద్ధతతో పరిష్కారాలు అందించాలని, సమస్యలు పునరావృవతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ వికాస్ మర్మత్ సూచించారు. ఎ.పి.జె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమిషనర్ పాల్గొని ప్రజలనుంచి అర్జీలను స్వీకరించారు.

'జగనన్న సురక్ష'పై అవగాహన



మాట్లాడుతున్న డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : జగనన్న సురక్ష కార్యక్రమం అవగాహనలో భాగంగా ఆత్మకూరు పట్టణంలోని 12, 13, 14 వార్డుల సచివాలయాలలో సోమవారం జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య ఆధ్వర్యంలో వాలంటీర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదిశేషయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమంపై వలంటీర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, 13, 14 వార్డుల కౌన్సిలర్లు తోకల తిరుపతమ్మ, పొడమేకల పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు తహశీల్దార్ లక్ష్మీ నరసింహ అన్నారు. సోమవారం మండలంలోని చెర్లోఎడవల్లి గ్రామంలో జగనన్న సురక్ష సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జగనన్న సర్వేను ఆయన సర్వే ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రతి కుటుంబానికి నూరు శాతం లబ్ధి చేపడుతుందన్నారు. ప్రజలకు అవసరమైన అన్ని ధ్రువీకరణ పత్రాలను ఇతర ప్రభుత్వ సేవలను గుర్తించి ఉచితంగా అందజేస్తామని తెలిపారు. గ్రామ సచివాలయ ఉద్యోగులు వలంటీర్లు బాధ్యతగా ఇంటికి వెళ్లి జగనన్న సురక్ష సర్వే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన వారికి సూచించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

విశ్వనాథరావుపేటలో 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ గండూరి మంజుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పాల్గొని సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయా లేవా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతిఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని జగన్మోహన్ రెడ్డి



బిట్రగుంటలో..

ప్రభుత్వం పని చేస్తుందని, సంక్షేమ పథకాలు అందని వారు వలంటీర్లకు తెలియజేయాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రతి ఒక్కరికి ఉచితంగా ప్రభుత్వ సేవలు ఏ విధంగా వాలంటీర్ వ్యవస్థ పని చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం మండల ఉపాధ్యక్షురాలు మద్దిబోయిన పద్మమ్మ భర్త ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను, మాజీ సర్పంచ్ సుందర మూర్తి కుమారుడు వై.విజయ్‌కుమార్, కుటుంబ సభ్యులను, వార్డ్ మెంబర్ చిలక భారతి వారి భర్త చిలక జయరాం అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, సీనియర్ నాయకులు గండూరి శ్రీనివాసులు, ఎంపిటిసి ఏకే సుందర్ రాజ్, ఉప సర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, నిర్మల్, మద్దిబోయిన శేఖర్ యాదవ్, షమ్మీ ఉల్లా, బొంత సుధీర్, మండల అధికారులు, నాయకులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

బస్సు కోసం విద్యార్థుల నిరీక్షణ

- స్పందించని అధికారులు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జడదేవి, అలివేల మంగాపురం, తూర్పు బోయండుగుల, ఆయా గ్రామాల నుండి వచ్చి విద్యను అభ్యసిస్తున్న నేపద్యంలో ఇంటికి చేరడానికి ప్రత్యేక బస్సు ఏర్పాటుచేసినా అధికారులు వాటిని అర్ధాంతరంగా నిలిపి వేయడంతో విద్యార్థుల పరిస్థితి ఎంతో దయనీయంగా తయారైంది.



రోడ్డుపై వేచివున్న విద్యార్థులు

సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు ఒక్క ఆర్‌టిసి బస్సు కూడా లేకపోవడంతో విద్యార్థులు నడిరోడ్డుపై నిరీక్షిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిల్లల భవిష్యత్తు కొరకు ఎన్నో రకాల పథకాలు ఇస్తూ చదువుకు ప్రోత్సహిస్తుంటే ఆర్‌టిసి అధికారులు మాత్రం కేవలం ఆదాయం కోసం చూసుకుంటూ బస్సుల సర్వీస్ రద్దు చేయడం సమంజసం కాదని ప్రజలు ఆక్షేపిస్తున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి స్కూల్ వేళల్లో బస్సులు నడపాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



ఎంఎల్‌సి పర్వతరెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు

రెడ్‌క్రాస్ స్పాస్టిక్ సెంటర్‌లో ఎంసి మెంబర్ రాజేంద్ర ప్రసాద్, కన్వీనర్లు నేతాజీ సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి సతీమణి పర్వత రెడ్డి ప్రవీణా, తనయుడు రాణా ప్రమోద్‌రెడ్డి, కుమార్తె చంద్రహాసలు స్పాస్టిక్ సెంటర్ చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి, చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. అనంతరం స్పాస్టిక్ సెంటర్ చిన్నారులకు, కేన్సర్ వైద్యశాలలో బాధితులకు వారు అన్నదానం చేశారు.

సిఎంను కలిసిన ఎంఎల్‌సి పర్వతరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు : తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని కలిసి ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డికి ముఖ్యమంత్రి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రశేఖర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సిఎం ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంపై చంద్రశేఖర్ రెడ్డి చూపుతున్న చొరవను ముఖ్యమంత్రి అభినందించారు.



ఇందుపూరులో 'గిరిజనుల మేలుకొలుపు'

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని ఇందుపూరు గిరిజన కాలనీలో సోమవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 'గిరిజనుల మేలుకొలుపు' అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సమస్త నాయకులు పొంగులూరు ప్రసాద్ మాట్లాడుతూ పల్లె పల్లెకు అంబేద్కర్ అనే నినాదంతో ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ వారిలో పూర్తి చైతన్యాన్ని తీసుకు వస్తున్నామని తెలియజేశారు. ఓటు హక్కు దాని ప్రాధాన్యత బాబాసాహెబ్‌రచనలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో దళిత నాయకులు ఎల్లు సాల్మన్ రాజు, నక్క గిరి, ముసలి నవీన్, దానం మాల్యాద్రి తదితరులు ఉన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని పొంగూరు మాలిచేలలో వెలసి ఉన్న అచ్చమాంబ తల్లి పేరంటాలకు సంబంధించి హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమాన్ని సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ మోదేపల్లి బ్రహ్మానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. జూన్ 18నుండి 25వరకు ఆలయ హుండీ లెక్కింపు చేయగా రూ.62,336లు వచ్చినట్లు తెలిపారు. ఆలయ హుండీ లెక్కింపులో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వంటసామగ్రి అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి



ఎఆర్‌ఆర్ ప్రభుత్వ పాఠశాలకు రూ.15 వేలు విలువ చేసే వంట సామ గ్రిని మన ఫౌండేషన్ అధినేత మన్నేటి.వెంకట రెడ్డి అందించి నట్లు సభ్యులు తెలిపారు. సోమవారం ప్రభుత్వ పాఠశాలలో హెచ్‌ఎం భిక్షాలకు వంట సామగ్రిని వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఇబ్బందులు పడకుండా వారికి కావల్సిన సౌకర్యాలు కల్పించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఊరికి మెట్టప్రాంతమైన ఉదయగిరి మంచిపేరు తేవాలని ఫౌండేషన్ అధినేత కోరినట్లు సభ్యులు తెలిపారు. సభ్యులు గాజుల. బాబు, అర్షద్, తాహెర్, నౌషాద్, శ్రీను, మస్తాన్ పాల్గొన్నారు.

బదిలీల ప్రక్రియ పూర్తి

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల విభాగం డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు చేపట్టిన కార్యదర్శుల ఇతర జిల్లాల, అంతర్ జిల్లాల బదిలీల ప్రక్రియను నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పారదర్శకంగా పూర్తి చేశామని కమిషనర్ వికాస్‌మర్మత్ ప్రకటించారు. ఎ.పి.జె. అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం కార్యదర్శులకు బదిలీల ధ్రువీకరణ పత్రాలను కమిషనర్ అందజేశారు.కావలి, గూడూరు, నాయుడుపేట, వెంకటగిరి, ఆత్మకూరు, సూళ్లూరుపేట కమిషనర్‌లు పాల్గొన్నారు.

తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-పొదలకూరు : పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణంలోని (విఆర్ఒ కార్యాలయం) రైతులకు సంబంధించిన విద్యుత్ రికార్డులు భద్రపరిచే భవనం సోమవారం మధ్యాహ్నం ఒక్కసారిగా శ్లాబ్ పెచ్చులూడి పడ్డాయి. రూమ్‌లోని పరికరాలు వస్తువులు పాడయ్యాయి. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది.

ఎంఎల్ఎకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-బిట్రగుంట : విశ్వనాథరావుపేట పంచాయతీ పరిధిలో ఉన్న జెడ్‌పి పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కల్పించాలని కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, సర్పంచ్ గండూరి మంజుల ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డికి తెలపడంతో ఆయన స్పందించి ఆర్‌టిసి అధికారులతో మాట్లాడి సోమవారం నుండి బస్సును నడిపేందుకు చర్యలు తీసుకున్నందుకు ఎంఎల్ఎకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గండూరి మంజుల మాట్లాడుతూ జెడ్‌పి పాఠశాలలో సుమారు 400 మందికిపైగా విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. వారు పాఠశాలలకు రావడానికి చాలా ఇబ్బందికరంగా ఉందని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు గంగాధర్ తెలపడంతో సమస్యను ఎంఎల్ఎ దృష్టికి తీసుకొని వెళ్లడంతో బస్సును ఏర్పాటు చేశారని, బస్సు తెల్ల గుంట, అల్లిమడుగు అగ్రహారం చెంచులక్ష్మి పురం నాగులవరం గ్రామాలకు వారికోసం ఏర్పాటు చేశారన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఠాగూర్, ఏకే సుందర్ రాజ్, గండూరి శ్రీనివాసులు, బత్తుల రవి, తదితరులు పాల్గొన్నారు.